నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 9 ఏప్రిల్ 2023

కేజీబీవీ విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

నవ తెలంగాణ-మెదక్‌డెస్క్

మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, పోక్సో చట్టం, బాల్య వివాహాల, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమెన్ షీటీమ్ యొక్క ప్రాముఖ్యత ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏబీ దుర్గ శనివారం కొండపాక కేజీబీవీ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుర్గ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బాల బాలికల రక్షణ మహిళల రక్షణ గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు మానసికంగా, శారీరకంగా గృహహింసకు గురైతే వెంటనే మహిళా పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా 100, 8333998699, 7901640473, 9494639498లలో సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, అధ్యాపకులు సుదర్శన్, భాగ్యరాజ్, సిద్దిపేట షీ టీమ్ సిబ్బంది, మహిళ కానిస్టేబుళ్లు పద్మ, సంగీత, కానిస్టేబుళ్లు స్వామి, ప్రకాష్ పాల్గొన్నారు.



మహిళపై కుక్కల దాడి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 30వ వార్డ్ సంతోష్ నగర్ కాలనీకి చెందిన ఓ మహిళ శనివారం బస్తీలో వెళ్తుండగా ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. కాగా మున్సిపల్ అధికారులు కుక్కల బెడద నుంచి తమను రక్షించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.











మోడీ గో బ్యాక్

- ఎన్నికల హామీలను మరిచిన బీజేపీ
- ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రం
- ప్రధాని మోడీ పర్యటనకు వ్యతిరేకంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు

సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సంగారెడ్డి

వాగ్దానాలు, హామీలను మరిచిన మోడీ గో బ్యాక్ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద, నారాయణఖేడ్‌లో వేర్వేరుగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బీరం మల్లేశం, నారాయణఖేడ్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నేటికి నెరవేరలేదన్నారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటకు ఇస్తానని చెప్పి నేటికీ నిధులు కేటాయించలేదని ఆరోపించారు. అదేవిధంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కూడా నిధులు కేటాయించలేదని, ఎన్‌టిపిసి విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని దానిని కూడా విస్మరించారన్నారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నేటికీ ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. ఆంధ్రాలో పోలవరానికి జాతీయ హోదా ఇచ్చినట్టు తెలంగాణలోని కాళేశ్వరం, రంగారెడ్డి - పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తారనుకుంటే దానికి అతీగతి లేదన్నారు. కృష్ణ బోర్డును ఏర్పాటు చేసి తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడం వల్ల నేటికీ రాష్ట్రాల నీటి వాటా తేల్చ లేదన్నారు. చివరకు రాష్ట్రాల పరిధిలోని అధికారాలను కూడా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యా, విద్యుత్‌కు సంబంధించి హక్కులను తమ ఆధీనంలోకి తీసుకొని ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగాన్ని కారు చౌకగా ప్రైవేటు వాళ్లకు కట్టబెడుతున్నారన్నారు. కాజీపేట, మాచర్ల రైల్వే లైన్‌కు గతంలో 10 కోట్లు కేటాయించి సర్వే చేయాలని, సర్వే చేసిన నేటికి నిధులు కేటాయించలేదన్నారు. గతంలో మంజూరు చేసిన ఐటిఐఆర్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని సహజ వనరులు, సింగరేణి ప్రయివేటీకరణ చేయడానికి కేంద్రం ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. గతంలో రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో మోడీ సింగరేణిని ప్రైవేటీకరణ చేయమని చెప్పి.. నేడు బొగ్గు గనులకు టెండర్లు వేయటం సిగ్గుచేయడానికి విమర్శించారు. ఇప్పటికైనా మోడీ రాక సందర్భంగా జరుగుతున్న రాష్ట్ర ప్రజల నిరసనను అర్థం చేసుకొని గతంలో ఇచ్చిన వాగ్దానాలు, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, నాయకులు బాలరాజ్, సాయిలు, యం. మహేష్, నరసింహారెడ్డి, కే. మహేష్, భానుచందర్, నారాయణఖేడ్‌లో ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, కమిటీ సభ్యులు నర్సింలు, గణపతి, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మెదక్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మెదక్ జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ పర్యటనకు వ్యతిరేకంగా శనివారం సీపీఐ(ఎం) నాయకులు మెదక్‌లో నిరసన వ్యక్తం చేశారు. మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం మాట్లాడుతూ తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని అన్నారు. సింగరేణి లాంటి సంస్థలను పూర్తిగా ప్రయివేటీకరించడానికి సిద్ధమయ్యారన్నారు. తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గుగనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రయివేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారం ఉక్కు, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తడంలేదని మండిపడ్డారు. యూపీఏ హయాంలో మంజూరైన ఐటీఐఆర్‌ను రద్దు చేసిందన్నారు. కృష్ణా నదీజలాల పంపిణీ పంచాయతీపై రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసి రెండు నదులను తన పరిధిలోకి లాక్కుందనారు. గిరిజన, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. విభజన హామీలను వెంటనే నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బస్వరజ్, సంతోష్ జిల్లా నాయకులు ప్రవీణ్, జగన్, అజయ్, లచ్చ గౌడ్, షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: రాష్ట్ర విభజన హామీలను అమలు చేసిన తర్వాతనే ప్రధాని మోడీ తెలంగాణలో అడుగుపెట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం సీపీఐ ఆధ్వర్యంలో తలలకు నల్ల రిబ్బన్లు కట్టుకొని మోడీ గోబ్యాక్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చని ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని విమర్శించారు. తొమ్మిదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు ఏ ఒక్క పని చేయని మోడీ తీరని అన్యాయం చేశారని విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కలగానే మిగిలిందని ఎద్దేవా చేశారు. గతంలో సింగరేణిని ప్రైవేటీకరించబోమని ప్రధాని ప్రకటించారని, కానీ మళ్లీ టెండర్లు పిలిచి తన హామీలే అబద్ధాలని నిరూపించుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గూడెపు సుదర్శన్, అవు శెర్ల కృష్ణ, తిగుల్ల రాకేష్, తన్నీరు శ్రీనివాస్, లచ్చయ్య, కనకయ్య, సురేందర్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి పదేపదే రాష్ట్రానికి వచ్చి ఏం లాభమని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రధాని మోడీ పర్యటనకు వ్యతిరేకంగా సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తాలో ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్షం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. సింగరేణి లాంటి సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించడానికి సిద్ధమైందన్నారు. తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నీటిని ఒక్కొక్కటిగా ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలు పన్నుతున్నదన్నారు. బయ్యారం ఉక్కు, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్ టి పి సి విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తడం లేదన్నారు. యూపీఏ హయాంలో మంజూరైన ఐటిఐఆర్ ను రద్దు చేసిందని, కృష్ణా నదీజలాలు పంపిణీ పంచాయితీ పై రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్ ఏర్పాటు చేసి రెండు నదులను తన పరిధిలోకి లాక్కుందన్నారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధినీ పూర్తిగా విస్మరిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ రాష్టానికి వచ్చి ఏమి లాభమని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కు కేంద్రం ప్రభుత్వం జనరల్ యూనివర్సిటీ మంజూరీ చేయాలని,జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు సింగిరెడ్డి నవీన, దాసరి ప్రశాంత్ నాయకులు రెడ్డమైన అరవింద్, ఆముదాల రంజిత్ రెడ్డి,కర్రోల్ల నవీన్, ఆంజనేయులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొమురవెల్లి: ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా మోడీ గోబ్యాక్ అంటూ సీపీఎం కొమరవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో హైదరాబాదు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదన్నారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా ఇవ్వడంలేదన్నారు. తెలంగాణ హక్కులను కేంద్రం హరిస్తుందన్నారు. తెలంగాణలోని సింగరేణి ప్రైవేట్‌పరం చేయాలని చూస్తుందన్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టబడుదారుల కట్టబెట్టిందని విమర్శించారు. రైల్వే స్టేషన్, ఓడరేవులు, బీమా సంస్థలను ప్రైవేటు పెట్టబడిదారులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మతం మీద కులాల పేరు మీద మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. నిత్యాసర వస్తువులు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేదలపై మోయలేని భారాన్ని వేసిందన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు సనాది భాస్కర్, అత్తిని శారద, నాయకులు తేలు ఇస్తారి, పుల్లంపల్లి సాయిలు, దాసరి శ్రీనివాస్ ,దాసరి బాలస్వామి, దాసరి యాదగిరి, కృపాకర్, ఆరుట్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : కేంద్రంలో అధికార పార్టీ బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని, హామీల అమలులో కేంద్రం పూర్తిగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ విమర్శించారు. హైదరాబాదులో పీఎం పర్యటన నేపథ్యంలో శనివారం హుస్నాబాద్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణకు రాష్ట్ర విభజనలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా విభజన హామీలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, కొహెడ కొమురయ్య,ఎగ్గోజు సుదర్శన్ చారి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులు మోటం బాలయ్య, పొదిల కనకస్వామి, ఇజ్జగిరి కిష్టయ్య, పొదిల కుమారస్వామి, పుదిరి రఘుపతి, వంగోజు భాస్కరాచారి, ఇంద్రాల మల్లయ్య, దుద్దెడ రాజయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ కార్యదర్శి ఏలూరి స్వాతి, భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి పోగుల నవ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కోసం ప్రధాని రాకను నిరసిస్తూ శనివారం అక్కనపేట మండల కేంద్రంలో సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ మాట్లాడుతూ విభజన హామీలైన గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం ఉక్కు కర్మాగారం, ఎయిమ్స్ లాంటి హామీలను అమలు పర్చకుండా మోడీ తెలంగాణ కు రావడం అన్యాయమని అన్నారు. ఒక ప్రధాని స్థాయి వ్యక్తి రాజకీయాల కోసం అబద్దాలు ఆడటం ఘోరమైన తప్పిదామని అన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన 20 లక్షల కోట్లలో 17 లక్షల కోట్లు పేద మధ్య తరగతి ప్రజల నుండి వసూలు చేసిన్నట్టు సాక్షాత్తు పార్లమెంట్ లో ప్రకటించారని, పన్నులు కట్టేది పేద మధ్య తరగతి ప్రజాలైతే,పన్నుల రూపంలో ఇచ్చిన లోన్లు మాపి తో లాభపడేది సంపన్నులన్నారు. పన్నులు పెంచి పెద్దపై భారం వేస్తోందన్నారు. కందుకూరి కనకయ్య, కొమ్ముల పార్శరాములు, సీపీఐ గౌరవెల్లి గ్రామ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, నాయకులు చిట్టల కొమురయ్య, కొమ్ముల మల్లయ్య, ఆకారపు కనకయ్య, కొమ్ముల పర్శయ్య, కొమ్ముల చెంద్రయ్య, బాలకోమరెల్లి, దండెపు దుర్గయ్యా, కొమ్ముల కొమురయ్య, వెంకటయ్య, నందరపు మొగిళి, మహిళా నాయకురాలు, కొమ్ముల పద్మ, లక్ష్మీ, పుల్లూరి ఈరమ్మ, బారతమ్మ, కలమ్మ, వజ్రమ్మ, శాంతమ్మ లచ్చవ్వ, తదితరులు పాల్గొన్నారు.









మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ వెల్దుర్తి



మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామ శివారు అడవి ప్రాంతం నుంచి శనివారం అక్రమంగా ఎర్ర మట్టిని టిప్పర్లలో తరలిస్తున్న సమాచారం మేరకు మాసాయిపేట రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమై స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ధన్ సింగ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలించడం చట్టరీత్యా నేరమని, టిప్పర్లను స్వాధీనం చేసుకొని చేగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించినట్ల తెలిపారు.

కేతకిలో కేంద్ర సహాయ మంత్రి పూజలు



నవతెలంగాణ - ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెం దిన శ్రీ కేతకి సంగమేశ్వర దే వాలయంలో కర్ణాటక ఎంపీ, కేంద్ర బొగ్గు గనులు, రసాయ నాల సహాయ మంత్రి భగవత్ కుటుంబ సభ్యులతో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భ గుడిలోనే శ్రీ పార్వతీ సమేత కేతకి సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు శాలువా మరి పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆయన వెంట ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేవీపిఎస్ జిల్లా కార్యదర్శిగా కర్రోల్ల నవీన్

నవ తెలంగాణ - సిద్దిపేట



కేవిపిఎస్ సిద్దిపేట జిల్లా నూతన కార్యదర్శి గా కర్రోల్ల నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శిగా ఎన్నుకోవడం ఆనందకరమని అన్నారు. ప్రభుత్వాలు తీసుకొచ్చిన నిర్ణయాలను అమలుపరిచేందుకు, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. భవిష్యత్తులో సిద్దిపేట జిల్లాలో కెవిపిఎస్ సంఘాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

నవ తెలంగాణ మెదక్ టౌన్

జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ అంతర్జాతీయ విభాగం (నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ వింగ్) (ఎన్ డి ఎస్ సి) ఇంటర్నేషనల్ కౌశల్ మహోత్సవ్ పేరిట నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నదని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం తెలిపారు. విదేశాలలో పని చేయడానికి, తమ కెరీర్‌ని మార్చుకోవాలనుకునే నైపుణ్యత గల అభ్యర్థుల కోసం ఎన్‌డీఎస్‌సీ ఆన్‌లైన్ ద్వారా ఇంటర్నేషనల్ జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రైమ్‌హెల్త్ కేర్ గ్రూప్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ హాస్పిటల్స్, ఎంసి డోనాల్డ్స్, ఎమిరేట్ ట్రాన్స్ పోర్ట్స్, క్యాపిటల్ నర్స్, ప్రైయిమ్స్, ఖాస్ సాహెబ్, డి పి వరల్డ్, వర్ధమాన్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీలలో ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఐటీఐ, పాలి టెక్నిక్, ప్రొఫెషనల్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. విదేశాలలో పని చేయాలనుకునే ఆసక్తి గల అభ్యర్థులు, తమ కెరీర్‌ని మార్చుకోవాలనుకునే నిరుద్యోగ యువత ఈ నెల 9 లోగా https://www.kaushalmahotsav.nsdcdigital.org/International/Candidate వెబ్ సైట్ నందు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

పదో తరగతి నాల్గో రోజు పరీక్ష ప్రశాంతం

నవ తెలంగాణ మెదక్ టౌన్



పదో తరగతి నాల్గవ పరీక్ష గణితం ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 99.79 శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 10,700, ప్రైవేట్ విద్యార్థులు 3 హాజరు కావాల్సి ఉండగా 23 మంది పరీక్షకు హాజరు కాలేదని, ఏ విద్యార్థి కూడా డిబార్ కాలేదని, మాల్ ప్రాక్టీస్ జరగలేదని తెలిపారు. శనివారం మనోహరాబాద్ మండలంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును నిశితంగా గమనించి హాజరు గురించి ఆరా తీశారు. సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, ఎవరూ సెల్ ఫోన్ పరీక్షా కేంద్రానికి తీసుకురాకుండా చర్యలు చేపట్టాలని చీఫ్ సూపరింటెండెంట్‌కు సూచించారు. అదనపు కలెక్టర్ రమేష్ నర్సాపూర్ లోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను, డీఈఓ, ఆర్డిఓ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్, మెదక్, రామాయంపేట, నిజంపెద్త, ఎల్దుర్తి, శివ్వంపేట, రేగోడ్, అల్లాదుర్గ్, పెద్ద శంకరంపేట్‌లోని 30 పరీక్షా కేంద్రాలను పరిశీలించారని తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరగలేదని అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు.

నాలుగో వార్డులో హెూమియో మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



హెూమియో వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయని గజ్వేల్ ఏసిపి మడత రమేష్ అన్నారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ నాలుగో వార్డులో హంస హెూమియో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంస హెూమియోపతి వారి సౌజ న్యంతో హెల్త్ క్యాంప్ నిర్వహించడం సంతోషకరమన్నారు.మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు కౌన్సిలర్ పంబాలఅర్చన శివకుమార్ ఆధ్వర్యంలో హంస హెూమియోపతి మెడికల్ సైన్స్ కాలేజీ వారి సౌజన్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ క్యాంపు లో కాళ్లు, చేతుల, కీళ్ల నొప్పులు, ఉన్నవారికి మందులు పంపిణీ చేశారన్నారు. అవసరమైన వారికి భద్ర డయాగ్నోస్టిక్స్ సెంటర్లో ఉచితంగా ఎక్స్రేలు తీయించడం జరిగిందన్నారు. వార్డు ప్రజల కోసం హెల్త్ క్యాంపు నిర్వహణపెట్టి సహకరించిన హంస హెూమియో హెల్త్ కేర్ సెంటర్ వారికి నాలుగో వార్డ్ కౌన్సిలర్ పంబల అర్చన శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్. సి రాజమౌళి ,3 వార్డ్ కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య,1 వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు,ఎన్. సీ సంతోష్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వాగ్దానమే.. రుపాయీ ఖర్చు చేయలేదు

నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్ర సీఎం కేసీఆర్,మంత్రి హరీశ్ రావు హమీలే ఘనంగా ఉంటాయని.. బెజ్జంకి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాభివృద్ధికి మంత్రి ఇచ్చిన వాగ్దానామే గాని.. నేటికి రుపాయి ఖర్చు చేసిందేలేదని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం సందర్భంగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లాధ్యక్షుడు సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం గీతా ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లాల పునర్విభజన అనంతరం 2016లో లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి హరీశ్ రావు హజరై ఆలయాభివృద్ధికి ఇచ్చిన వాగ్దానాన్ని సెల్ ఫోన్ యందు చూపిస్తూ పొన్నం మాట్లాడారు. ఆలయాభివృద్ధి సుందరీకరణ పనులకు రూపొందించిన డీజిటల్ గ్రాఫిక్స్ చిత్రాలు ఏళ్లుగా మంత్రి హరీశ్‌రావు పరిశీలనలకు.. వాగ్దానాలకే పరిమితమయ్యాయన్నారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బోనగిరి రాజేందర్, పులికృష్ణ, శానగొండ శ్రవణ్,మంకాల ప్రవీణ్, బండిపెల్లి రాజు, చెప్యాల శ్రీనివాస్, మానాల రవి,దోనే వెంకటేశ్వర రావు,గూడెల్లి శ్రీకాంత్,వడ్లూరీ పర్శరాం పాల్గొన్నారు.

పొన్నం వద్ద కాంగ్రెస్ శ్రేణుల అసహనం?

కరీంనగర్ జిల్లాధ్యక్షుడు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వ్యవహరించే తీరుపై పొన్నం ప్రభాకర్ వద్ద పలువురు మండల కాంగ్రెస్ శ్రేణులు అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. పార్టీ కోసం పనిచేసే వారిని విస్మరించి వ్యక్తుల కోసం పాటుపడే వారికి ప్రాధాన్యతనిస్తూ విభేదాలు సృష్టిస్తూ పార్టీ నిర్వీర్యానికి ఊతం పోస్తున్నారని పొన్నం వద్ద పలువురు కాంగ్రెస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది.

సీపీఎం-సీపీఐ ఉమ్మడి సమావేశాన్ని జయప్రదం చేయండి

సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే సీపీఎం-సీపీఐ ఉమ్మడి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. ఈ సమావేశానికి సీపీఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, సీపీఐ అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎ.రాజ, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు, సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె.నారాయణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద విధానాలను అనుసరిస్తూ ప్రజలపై భారాలు వేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం నిర్వహిస్తామన్నారు. సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, సందబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పి నిరుద్యోగ మార్చ్ చేయండి

నవ తెలంగాణ - సిద్దిపేట



జిల్లాలలో నిరుద్యోగ మార్చ్ చేస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చెబుతున్నాడని, ముందు కరీంనగర్ లో కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో చెప్పిన తర్వాతనే నిరుద్యోగ మార్చ్ నిర్వహించాలని టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండల సంపత్ రెడ్డి అన్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ హరీశ్ రావు పుట్టుక, చావు బిఆర్ఎస్ పార్టీలోనే అని అన్నారు. అమరవీరుల స్థూపం వద్ద ఆత్మ బలిదానాల గురించి మాట్లాడుతున్నారని, పేపర్ల లీకేజీకి కారకులైన బిజెపి వారు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, మరొకసారి అమరవీరుల స్థూపం వద్దకు వచ్చే అర్హత వారికి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర మల్లేశం, ఎల్లారెడ్డి, లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ శివారు కడవేరుగు గ్రామానికి వెళ్లే రోడ్డు, రేణుక గార్డెన్ సమీపంలోని పంట పొలాలలో శనివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నట్లు అలాగే గుర్తుతెలియని వ్యక్తి శవం కింద కేసు నమోదు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. మృతుని శరీరంపై పూర్తిగా గాయాలు ఉండడంతో హత్యనా లేక ఆత్మహత్య నా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

అందోల్ మండల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొననున్న మంత్రి



నవతెలంగాణ-జోగిపేట

ఈనెల 12న అందోల్‌లోని లక్ష్మి నరసింహ స్వామీ ఫంక్షన్ హాలులో అందోల్ మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాట్ల పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు జయపాల్ రెడ్డి, నరేందర్, డి.బీ నాగభూషణం, నారాయణ, జగన్మోహన్ రెడ్డి, లింగాగౌడ్, రామ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మండల రైతు సమన్వయ సమితి సభ్యుల అశోక్, ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, గజేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని సింగూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్త దూదేకుల ఖాజామీయా ఇటీవలే గుండె నొప్పితో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సీఎం ఆదేశాలతో రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మృతిని కుటుంబానికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీలో సభ్యత్వం పొంది ఉండి ప్రమాదవశాత్తు చనిపోతే ప్రతి ఒక్కరికి ఈ బీమా వర్తిస్తుందన్నారు. ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. ఎక్కడైనా తమ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ప్రమాదాలు జరిగిన వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పుల్కల్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్టెపు వీరారెడ్డి, సీడీసీ మాజీ డైరెక్టర్ జైపాల్ నాయక్, రాయపాడు గ్రామ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్



పటాన్‌చెరు



జహీరాబాద్



సంగారెడ్డి



వట్‌పల్లి

నవతెలంగాణ-పటాన్‌చెరు

గుడ్ ఫ్రైడే, ఈస్టర్‌ను పురస్కరించుకుని శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా పలుచోట్ల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొని.. కార్యక్రమాలను ప్రారంభించారు.

ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సమానత్వానికి దోహదం చేశాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ద్విచక్ర వాహనాల ర్యాలీ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరి పట్ల ప్రేమ, అనురాగం ఆప్యాయతో మెలగాలని క్రీస్తు తన బోధనల ద్వారా విశ్వవ్యాప్తంగా ప్రచారం చేశారన్నారు. క్రిస్టియన్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : ప్రపంచ శాంతి ప్రదూత జీసస్ ఆశయాల సాధనకు.. ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పిలుపునిచ్చారు. క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని టీపీసీసీ నాయకులు వై.నరోత్తంతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. శాంతి ప్రదూత క్రీస్తు జీసస్ ఎన్నో సమస్యల పరిష్కారాలను పవిత్ర గ్రంథం బైబిల్‌లో పొందుపరిచారన్నారు. ఆయన చూపిన బాటలో యువత నడి స్తే ఎక్కడ కూడా అశాంతికి మార్గం ఉండదని అన్నారు. వై.నరోత్తం మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ నాయకులు డా.స్టాలిన్, మార్క్ శివప్ప, డిఎస్ జాన్ వెస్లీ, పాస్టర్లతో పాటు బాబి రాము తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్ సంగారెడ్డి నియోజకవర్గం ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం పాత బస్టాండ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ సీయస్ఐ చర్చ్ వద్ద ముగిసింది. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్లు మాట్లా డుతూ.. మానవాళి పాప విమోచనకై యేసుక్రీస్తు తన ప్రాణాలను సిలువలో అర్పించిన దినాన్ని గుడ్ ఫ్రైడే గా తిరిగి మూడో రోజు ఆదివారం సమాధిలో నుండి లేచిన రోజు ఈస్టర్ గా జరుపుకుంటామని అన్నారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి అనంత కిషన్‌లు ప్రజలందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టి యన్ ఫోరమ్ రూబెన్‌రెడ్డి, ప్రవీణ్, సునీల్, సొలొమోన్, శశికాంత్ ప్రభాకర్, వినయ్‌రాజ్, మహిపాల్, రాజు, నియోజకవర్గంలోని వివిధ చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు భారీగా పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : మండల కేంద్రమైన వట్‌పల్లిలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని క్రైస్తవ సంఘ పాస్టర్లు, సోదరులు ప్రేయర్ టవర్ చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ ర్యాలీని రాజనర్సింహ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా రాయిపల్లి అల్లా దుర్గం ప్రధాన రహదారిపై సత్య సువార్త ప్రకటించారు. క్రీస్తు మరణం, పునరుత్థానము వలన సమస్త మానవాళికి విమోచన కలిగిందని దైవజనులు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం. మైబతుప్పూర్. షాపూర్. గొర్రెకల్ తదితర గ్రామాలకు చెందిన సంఘ కాపరులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామి జాతరకు రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలో నేటి నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న మల్లికార్జున స్వామి జాతర మహెూత్స వానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ రూ.లక్ష విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు మండల ముదిరాజ్ సంఘం నాయకుల చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్యారాల మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా.. తనవంతు ఆర్థిక సాయం అందజేస్తూ ప్రజాసేవకే అంకితం అవుతున్న నీలం మధు ముదిరాజ్‌ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా గుడులు, బడుల నిర్మాణాలకు తన సొంత డబ్బులు ఖర్చు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, జింక గోపాల్, పాల సత్తయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, గొల్ల కృష్ణ, తుడుం శ్రీనివాస్, యాదవ రెడ్డి, వీరేష్, చింతల వీరేష్, ఎన్ఎంఆర్ యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్‌లో అవార్డుల ప్రదానోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో శనివారం అచీవ్మెంట్ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల స్వాగత అభినయ నృత్య గీతంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డిలు సరస్వతీ మాత చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించి, పటాన్ని పూలమాలలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు స్వయంగా నేర్చుకొని సామర్థ్యాన్ని పెంచుకోవాలని.. జీవితాంతం నేర్చుకోగలిగేలా తమనుతాము మలుచుకోవటం వల్ల జీవితంలో అనేక విజయాలు సాధిస్తారన్నారు. ప్రిన్సిపాల్ ఈ.కరణాకర్ రెడ్డి మరియు వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణా రెడ్డి అవార్డులనందుకున్న విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి.. ఆశీర్వదించారు. ఈ కార్య్ర కమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హత్యకు గురైన కుటుంబానికి నీలం మధు ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

హత్యకు గురైన కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ఆరో వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు. బొల్లారం బాలాజీ నగర్‌కి చెందిన ప్రసాద్ హత్యకు గురికావడంతో ప్రసాద్ తండ్రి బాలరాజుకి ఆర్థిక సహాయం అందజేశారు. నీలం మధుకు ప్రసాద్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల వితరణ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ తన పుట్టినరోజును పురస్కరించుకొని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు సేవ చేయడం తను అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాగా పాలకవర్గం సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరూప రాంరెడ్డి, నవీన్ రెడ్డి, లింగం, జి రాజు, భద్రయ్య, కో ఆప్షన్ సభ్యులు కృష్ణారెడ్డి, మురళి, భాస్కర్ రెడ్డి, యాదగిరి, రమేష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, ప్రభాకర్, సుదర్శన్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కంగ్టి మండలంలోని ముకుంద్ తాండాకు చెందిన రాథోడ్ మినిత ఎంబీబీఎస్‌లో సీటు సాధించగా.. తాండా సర్పంచ్ సరేఖా వెంకట్ శనివారం ఘనంగా సన్మానించి రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మారుమూల తాండాలోని పిల్లలు కష్టపడి చదివి ఉన్నతస్థాయి విద్యాకోర్సుల్లో సీట్లుసాధించి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా ఎదగాలన్నారు. విద్య కోసం ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ తాండా విద్యార్థి ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం తమ తాండాకు గర్వకారణమన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని తాండా పిల్లలు చదువుకోవాలన్నారు. లంబాడ హక్కుల పోరాటసమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ప్రకాశ్ రాథోడ్, కిషన్ టీచర్, తాండావాసులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభలో పాల్గొనేందుకు సంగారెడ్డి నియోజ కవర్గం నుండి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్‌పాండే నేతృత్వంలో సుమారు మూడువేల మంది తరలివెళ్లారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మండలం రుద్రారం సమీపంలోని గణేష్‌గడ్డ శ్రీ వరసిద్ధి వినాయకాయస్వామి ఆలయం వద్ద హైదరాబాద్ తరలివెళ్లే వాహనాలకు రాజేశ్వర్‌రావ్ దేశ్‌పాండే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు దేశ్‌పాండే మాట్లాడుతూ.. కుటుంబ నియంతృ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పోచారం రాములు, నాయకులు డాక్టర్ రాజుగౌడ్, నాగరాజు, వాసు, శ్రీకాంత్, గిరి, ఆంజనేయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పక్షాన వైఎస్సార్ టీపీ పోరాటం



నవతెలంగాణ-సంగారెడ్డి

వైఎస్సార్ తెలంగాణ పార్టీ నిరుద్యోగుల పక్షాన పోరాడుతు న్నదని ఆ పార్టీ సంగారెడ్డి నియోజక వర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ లక్ష్మారెడ్డి గారి సాయినాథ్ రెడ్డి అన్నారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా.. పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆదేశాలతో సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటికో ఉద్యోగమని, నిరు ద్యోగ భృతి అని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగ సమస్యపై ఉమ్మడి పోరాటం చేయడానికి టి-సేవ్ అనే ఫోరం ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకతీతంగా పోరాటానికి సిద్ధమయ్యామన్నారు. ఈ ఉద్యమంలో అరెస్టులు ఎదురైనా, నిర్బంధించినా వెనక్కి తగ్గేది లేదన్నారు. జిల్లా యువజన విభాగం కోఆర్డినేటర్ ఆనంద్ గౌడ్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి రంగల్ల. రమేష్, ఎల్లయ్య, మైపాల్, ప్రవీణ్, శివ, మోహన్, దేవదాస్, రాజు, శ్రీకాంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం 47 మంది జర్నలిస్టులకు రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టులను పట్టించుకోలేదని.. కానీ ప్రస్తుత ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, మున్సిపల్ చైర్మెన్ రూబీనా నజీబ్, పార్టీ ఖేడ్ మండలాధ్యక్షులు పరమేష్, ఏఎంసీ చైర్మెన్ తనయులు అభిషేక్ షేట్కార్, తదితర ప్రజాప్రతినిధులు నాయకులు, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పరిశ్రమ వద్దంటూ.. రెండో రోజూ ధర్నా



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 529ఎఎ/1లో గల 13 ఎకరాల భూమిలో సురభి ల్యాబోరెటరిస్ కాలుష్య పరిశ్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని రెండో రోజూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. కాగా జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ వావిలాల నర్సింలు, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆయా గ్రామాల రైతులకు వ్యతిరేకంగా నిర్మాణం చేస్తున్న సురభి ల్యాబోరెటరిస్ పరిశ్రమ యాజమాన్యం వెంటనే నిర్మాణ పనులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కాలుష్య పరిశ్రమతో చుట్టుపక్కల పంటలు పండించుకోలేని దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడుతా యని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నిర్మాణ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ నిర్మాణం ఆపే వరకు రైతులు, వివిధ గ్రామాల ప్రజలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి జిల్లా అ ధ్యక్షులు దండు ప్రవీణ్ రావు, ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ దుర్గారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కిషోర్, మాజీ జెడ్పీటీసీ శశికళ వాసుదేవరావు, సర్పంచ్ స్వరూప, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, ఎల్లమ్మ గూడ మాజీ సర్పంచ్ రవీందర్, నాయినేని చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేశ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగిన ఐకేపీ వీవోఏల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ సమాఖ్యలు, ఇతర పనులు, ఆన్లైన్ పనులు చేసున్నారని.. వీరికి కేవలం రూ.3900 వేతనం మాత్రమే ఇస్తున్నారన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని, రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు అర్హులైన వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. వీఓఏల సమస్యల పరిష్కారం కోసం జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంతోష, మాధవి, నీలవేణి, పద్మ, రాధ, కల్పన, కృష్ణవేణి, బుచ్చమ్మ, సరిత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పులి సంచరిస్తున్నదని పుకార్లు

- రాత్రంతా గస్తీ కాసిన పోలీసులు
- పులి ఆనవాళ్లు లేవు.. భయం అవసరం లేదు : ఫారెస్ట్ అధికారులు



నవతెలంగాణ-ఝరాసంగం

ఎప్పుడూ లేని విధంగా సంగారెడ్డి జిల్లాలో పులి సంచరిస్తున్నదని కొన్ని రోజులుగా పుకార్లు వినిపిస్తున్నాయి. గత రాత్రి ఝరాసంగం మండలంలోని బోరేగావ్ గ్రామానికి చెందిన ఓ రైతు 2:30 గంటల ప్రాంతంలో పొలానికి వెళ్లి వస్తుండగా.. తనకు పులి కనిపించిందని గ్రామస్తులు చెప్పడంతో ఆ నోటా ఈ నోట మండల వ్యాప్తంగా ప్రచారం జరిగింది. గ్రామస్తులు ఝరాసంగం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. రాత్రంతా గ్రామంలో గస్తీ నిర్వహించారు.

పులి సంచరిస్తున్నట్టు ఆనవాళ్లు కనిపించలేదు..

శనివారం మధ్యాహ్నం గ్రామంలో పలు ప్రాంతాలను పరిశీలించాం. పులి సంచరించినట్లు ఆనవాళ్లు లేవు.. ఏదో ఒక అడవి జంతువు అయి ఉంటుందని గుర్తించాం. చుట్టూ ఎటు చూసినా అడవి ప్రాంతం లేదు.. పులి ఎలా సంచరిస్తుంది. ప్రజలెవరూ భయపడాల్సిన అవసరం లేదు.

–ఇనాయత్ అలీ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్



రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో కేంద్రమంత్రి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయాన్ని కేంద్ర ఎరువుల, రసాయనాల ఉత్పత్తుల శాఖ మంత్రి భగవత్ కోబా శనివారం సందర్శించారు. ఆలయ గర్భగుడిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదమంత్రాలతో స్వామివారి ఆశీస్సులు అనుగ్రహం ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం ఆయనకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు కేంద్రమంత్రిని శాలువాతో మర్యాదపూ ర్వకంగా సన్మానించారు. వారి వెంట అన్నప్ప ఖానాపూర్, ఆలయ మేనేజర్ క్రిష్ణ, ఆలయ అర్చకులు ప్రకాష్ జోషి, ఉన్నారు.

దివ్యాంగులకు బస్సు పాస్ మేళ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని దివ్యాంగుల కోసం రేపు(సోమవారం) బస్సుపాస్ మేళ నిర్వహిస్తున్నట్టు ఐకెపి ఏపిఎం కుమార్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఐకెపి కార్యాలయంలో రేపు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య ఆధ్వర్యంలో మేళ ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా రాలేని పరిస్థితి ఉంటే.. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో రూ.50ని ఐకెపి ఆఫీస్‌లో సీసీ వెంకట్ రెడ్డికి అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9441071134, 7382830800 పిఆర్ఓ పాండును సంప్రదించాలన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- కుటీర పరిశ్రమలతో అధిక లాభాలు
- గొంగ్లూర్ మహిళలు అందరికీ ఆదర్శం : సీబీడీటీ చైర్మెన్



నవతెలంగాణ-పుల్కల్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీబీడీటీ చైర్మెన్ జేబీ మహాపాత్ర అన్నారు. మండల పరిధిలోని గోంగ్లూర్ గ్రామంలో స్థానిక మహిళా సంఘం సభ్యులు నెలకొల్పిన సర్వోదయ ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ కాటేజ్ ఇండస్ట్రీ ఫేజ్ వన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని ప్రతీ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు.. వీరిలాగా ఏకతాటిపైకి వచ్చి కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా వారు ఆర్థికంగా ఎదగడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఆ గ్రామ సంఘం సభ్యులను వారు అభినందించారు. అక్కడ నువ్వులు, పల్లి నూనెలను తయారు చేసే విధానం, చిరుధాన్యాలు, పప్పులు, సబ్బులు, సర్ఫులను సిద్ధం చేస్తున్న తీరుపై ఆరా తీశారు. ముడి సరుకులు ఎక్కడ కొంటున్నారు.. వాటి ధరలు, ఉత్పత్తులను అమ్ముతున్న ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలా మహిళా సంఘాల ద్వారా నెలకొల్పిన పరిశ్రమలు జిల్లాలో ఎక్కడ లేవని కొనియాడారు. వారు తయారు చేస్తున్న వస్తువులకు భలే గిరాకీ రావడంతో సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమను ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కుటీర పరిశ్రమలు ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకొని అధిక లాభాలు పొందాలన్నారు. తమను అన్ని విధాలుగా ఆదుకుంటున్న సర్పంచ్ లక్ష్మి రామచంద్రారెడ్డికి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

29న సంగారెడ్డిలో అంబేద్కర్, పూలే జాతర

- పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి
- అంబేద్కర్, పూలే సందేశ్ యాత్రలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మహనీయుల జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏప్రిల్ 29న సంగారెడ్డిలో జరిగే అంబేద్కర్ పూలే జాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ పిలుపునిచ్చారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర శనివారం నారాయణఖేడ్, నాగలగిద్ద, మనూర్ మండలాల్లో సాగింది. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సామాజిక న్యాయానికి గొడ్డలి పెట్టుగా మారిందన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకరిస్తున్నదని.. దీంతో రిజర్వేషన్లు లేకుండా పోతున్నాయన్నారు .దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు కట్ట పెడుతూ ఊడిగం చేస్తున్నదన్నారు. నీతి అయోగ్ పేరుతో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లేకుండా చేసిందన్నారు. దళితుల దళిత గిరిజనులకు కవచంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తొలగించేందుకు పూనుకున్నదన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళిత గిరిజన మైనార్టీ బీసీ మహిళలపై అత్యధికంగా దాడులు జరుగుతున్నాయన్నారు. నిరుద్యోగం, ధరలు పెరుగుదల, దారిద్ర్యం దేశంలో ఎన్నడూ లేని విధంగా పెరిగిందని అన్నారు. దేశభక్తి ముసుగులో దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు. అంబేద్కర్ పూలే మహనీయులకు జయంతుల సందర్భంగా ఫోటోలకు దండేసి దండం పెట్టడం కాదు వారి ఆశయ సాధన కోసం నడుంబిగించాలన్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 29న నిర్వహించనున్న మహనీయుల జాతరలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. సంస్కృత కార్యక్రమాలు ఆటా, పాట, మాటతో పూలే, అంబేద్కర్ జాతరను కేవీపీఎస్ జిల్లా కమిటీ నిర్వహిస్తున్నదన్నారు. మేధావులు, సామాజిక వేత్తలు, రైతులు, కళాకారులు, రచయితలు, కవులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు కొటారి నర్సింలు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యు లు చిరంజీవి, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గణపతి నాయకులుప్రవీణ్ నర్సింలు దళిత సీనియర్ నాయకులు కంట్యాప్ప శ్రీకాంత్, శంకర్, మచ్చేందర్, శివనంద్, గౌతం, రాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచనలకు అనుగుణంగా నేడు(ఆదివారం) నిర్వహించ తలపెట్టిన అమీన్పూర్ మున్సిపల్ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం తన నివాసంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమ్మేళనంపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని 24 వార్డుల నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు హాజరయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే గురుతర బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. సమ్మేళనానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారని తెలిపారు. అమీన్పూర్ మున్సిపాలిటీని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సహాయ సహకారాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

చతుర్థికి ముస్తాబైన ఆలయం



నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో నేడు (ఆదివారం) నిర్వహించే సంకట చతుర్థిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ట్రస్ట్ సభ్యులు కోరారు. కాగా ప్రతీనెలా పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థిని నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెంట్లు, బార్ కెడ్లతో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు.

నవతెలంగాణ
మెదక్
ఆదివారం 09 ఏప్రిల్ 2023



జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందజేసిన సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి నివాసంలో శనివారం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చేతుల మీదుగా నర్సాపూర్ మండలానికి చెందిన జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందజేశారు .ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. ఈ వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నదని జర్నలిస్టుల కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు సూరారం నారాయణ హృధాలయ ఆస్పత్రిలో రాయితీపై జర్నలిస్టు కుటుంబ సభ్యులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బిక్షపతి చారి, శ్రీనివాస్, షణ్ముఖ చారి, శ్రీనివాస్, సుధాకర్ ,శ్రీశైలం, రాజు గౌడ్, కరీముద్దీన్, కిరణ్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్, యాదగిరి ,భాస్కర్, ప్రసాద్ గౌడ్, రామస్వామి, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మెదక్ టౌన్ : జిల్లాలోని మెదక్, కౌడిపల్లి ఉన్న మినీ గురుకులాల్లో గల వివిధ తరగతుల్లోని ఖాళీల భర్తీకి (2023-24) ప్రవేశ ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, రీజినల్ కో ఆర్డినేటర్ సంపత్ కుమార్ లు తెలిపారు. మెదక్‌లోని మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 సీట్లతోపాటు 2వ తరగతిలో 2 సీట్లకు, 3వ తరగతిలో 1 సీటుతో పాటు కౌడిపల్లిలో ఒకటవ తరగతిలో 30, రెండవ తరగతిలో 17, మూడవ తరగతిలో 10, నాల్గవ తరగతిలో 3 బ్యాక్ లాగ్ ఖాళీల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఆయా పాఠశాలల్లో చేరేందుకు మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన గిరిజన బాలికలకు మాత్రమే అవకాశం ఉందన్నారు. 5 సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు వచ్చే నెల 4వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 10వ తేదీన జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్దతిన విద్యార్థినులను ఎంపిక చేస్తామన్నారు. తల్లిదండ్రులు ఆదాయపు ధృవీకరణ పత్రంతోపాటు బర్త్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి గజిటెడ్ అధికారి ధృవీకరణతో మెదక్, కౌడిపల్లి మినీ గురుకులంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వివరాల కోసం 9948900450 (మెదక్), 8790641672 (కౌడిపల్లి) నెంబర్లకు సంప్రదించాలన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- కొల్చారం

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డిలు లాంఛనంగా ఆవిష్కరించారు. శనివారం కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. అలాగే బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సునీత రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అస్పృశ్యతను నివారించడం నుంచి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. అందుకోసం ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు కొనసాగాలని, ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, దళిత సంఘం నాయకులు పుర్ర ప్రభాకర్, నాయకులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వల్లే గ్రామాల అభివృద్ధి

జాతీయ అవార్డు సాధించినందుకు పాలక వర్గానికి సన్మానం
బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో పాటు గ్రామల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచడంతోనే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయని పోతారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో గ్రామ పంచాయతీలకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ సతత్ పురస్కార్ అవార్డులలో బాగంగా పోతారం గ్రామానికి పారిశుద్యం, పరిశుభ్రతలో ముందుండడంతో పోతారం గ్రామాన్ని జాతీయ అవార్డును దక్కించుకుంది. కాగా గురువారం మెదక్‌లో మంత్రి తన్నీరు హరీష్‌రావ్ చేతుల మీదుగా అవార్డును పొందారు. దాంతో శుక్రవారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి గ్రామ సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి, ఉపసర్పంచ్ వీరేశంలతో పాటు గ్రామ వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతోనే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయన్నారు. గ్రామ పాలక వర్గం గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలను పారిశుద్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతోనే గ్రామం అన్ని విదాలా అభివృద్ధి చెందిందన్నారు. ఇందుకు గ్రామ ప్రజల సహకారం చాలా ముఖ్యమని పూర్తి అవగాహనతోనే గ్రామపంచాయతీకి జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చినట్టు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బడికోలు లక్ష్మి, గౌండ్ల మంజు, పోచమ్మ, వడ్ల అమృత, చాకలి వెంకటేశ్, మన్నె నాగరాజు, మస్కూరి శంకర్, కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.


క్షేత్రస్థాయి బలగాన్ని సిద్ధం చేస్తున్నాం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ అధ్యక్షుడు రమావత్ వినోద్ ఆధ్వర్యంలో గ్రామ మండల స్థాయి కమిటీలు ఏర్పాటు కొరకై సమావేశం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి బలగాన్ని సిద్ధం చేస్తుందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం మండల జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుపై టీపీసీసీ దృష్టి సారించింది. దీనిలో భాగంగా ఈనెల 20 లోపు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో నుంచి కమిటీలకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నిజాంపేట మండలంలో మండల కమిటీలతో పాటు యువజన కమిటీల ఏర్పాటుకు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని. రాబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు సులేమాన్, కరుణాకర్ రెడ్డి, రాజు గౌడ్, అభిలాష్, తిరుమల్, కరుణాకర్, కాకి రాజయ్య, రామవత్ రాజు, తదితరులు పాల్గొన్నారు,

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే చినుమల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా
నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మెదక్ జిల్లాలో పదవ తరగతి నాల్గవ పరీక్ష గణితం ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 99 . 79 శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 10,700, ప్రైవేట్ విద్యార్థులు 3 హాజరు కావలసి ఉండగా 23 మంది పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు . ఎక్కడ కూడా మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. శనివారం మనోహరాబాద్ మండలంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆయా గదులలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును నిశితంగా పరిశీలించి హాజరు గురించి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, ఎవరు కూడా సెల్ ఫోన్ పరీక్షా కేంద్రానికి తీసుకురాకుండా చర్యలు చేపట్టాలని చీఫ్ సూపరింటెండెంట్‌కు సూచించారు. కాగా అదనపు కలెక్టర్ రమేష్ నర్సాపూర్‌లోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలను, డీఈఓ, ఆర్.డి.ఓ. ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్, మెదక్, రామాయంపేట, నిజాంపేట, వెల్దుర్తి, శివ్వంపేట, రేగోడ్, అల్లాదుర్గ్, పెద్ద శంకరంపేట్ మండలాలలోని 30 పరీక్షా కేంద్రాలను పరిశీలించి ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగలేదని పరీక్షల నిర్వహణ తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాధికిషన్, ఆర్డీవో శ్యాంప్రసాద్, డిప్యూటీ ఎంఆర్ఓ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలకు కాంగ్రెస్ హయాంలోనే పరిహారం

- కేసీఆర్ చేసింది శూన్యం
- సమగ్ర వ్యవసాయ విధానంలో తీవ్ర లోపం
- టీపీసీసీ ప్రతినిధులు సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆ పార్టీ పీసీసీ ప్రతినిధులు చౌదరి సుప్రబాతరావు, మ్యాడం బాలక్రిష్ణ ప్రకటించారు. శనివారం కాంగ్రెస్ ప్రతినిధుల బృందం హవేలి ఘనాపూర్ మండలం జక్కన్నపేట గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు నెలల వ్యవధిలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి రైతు బాధిత కుటుంబానికి కాంగ్రెస్ తరపున ఆర్థిక సాయం అందజేశామని, నాగరాజు కుటుంబానికి కూడా అదే తరహాలో సాయం ప్రకటించామన్నారు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు ఆత్మహత్యల నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుని, జీఓ నెంబర్ 421 ప్రకారం రూ. లక్షా 50 వేల పరిహారాన్ని ప్రకటించామన్నారు. 1998 నుంచి నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో రిపోర్టు ఆధారంగా ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య కుటుంబాల గుర్తింపు ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. దీంతో రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలే నమోదు కావడం లేదంటూ ముఖ్యమంత్రి వెకిలి ప్రకటన చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మెదక్ నియోజకవర్గంలో పర్యటించి రైతు ఆత్మహత్యలపై విచారణకు ఆదేశించాలన్నారు. జిల్లా కలెక్టర్ కూడా రైతు ఆత్మహత్యలపై త్రిసభ్య కమిటీ ద్వారా విచారణకు ఎందుకు సిద్ధం కావడం లేదని ప్రశ్నించారు. రైతు ఏ కారణంతో ఆత్మహత్య చేసుకున్నా జీవనాధారం వ్యవసాయమే కాబట్టి పరిహారం చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ జూపి మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన రైతు ఆత్మహత్యలపై విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ హఫీజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, జక్కన్న పేట్ మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ ఉప సర్పంచ్ లక్ష్మి నారాయణ గౌడ్, మల్లేశం, వెంకట్, దుర్గయ్య, భూపతి పూర్ ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి, భూపతి పూర్ మాజీ సర్పంచ్ యాదగిరి, కర్ణం కిష్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిమల్లె శ్రీను, అక్బర్ భాయ్, అల్లాడి వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ సల్మాన్, నవీన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు తరలివెళ్లి బీజేపీ నాయకులు






నవ తెలంగాణ-నర్సాపూర్ : హైదరాబాదులో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు శనివారం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు భారీగా హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. అంతకుముందు నర్సాపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. హైదరాబాదుకు తరలి వెళ్ళిన వారిలో బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, వెల్దుర్తి మండల్ బిజెపి అధ్యక్షులు నరసింహులు, చిలిపిచెడ్ మండల అధ్యక్షులు దశరథ, ఉన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు శనివారం పలు వాహనాలలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా కోణం విట్టల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తిరుపతి సికింద్రాబాద్ వందే భారత్ రైలు ఎక్స్‌ప్రెస్ ప్రారంభించడంతోపాటు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని. కేంద్రంలో తిరిగి. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. మండల బీజేపీ నాయకులు, బూరుగుపల్లి మాజీ సర్పంచ్ కాశీరాం, మంగలి కృష్ణ, బండల శ్రావణ్ కుమార్, బుగుడాల కృష్ణ, సాయిలు, విశ్వనాథం, ఆయా గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు వాహనాలలో తరలి వెళ్లారు.

అటవీ అధికారుల నిర్లక్ష్యంతో చెట్ల నరికివేత





వాల్టా చట్టాన్నికి తూట్లు

నవ తెలంగాణ-టేక్మాల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒకపక్క హరితహారం కార్యక్రమంలో మొక్కలు పెంచుతుంటే, మరోపక్క ఫారేస్ట్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పెద్ద పెద్ద చెట్లను నరికి వేస్తూ అక్రమార్కులు హరితహారానికి తూట్లు పొడుస్తున్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శివారు ప్రాంతంలో భారీ వృక్షాలను అక్రమార్కులు నేలమట్టం చేస్తున్నారు. మండలంలో ఎక్కడ చూసినా భారీ వృక్షాలు నరికివేతకు గురవుతున్నాయి. వాల్టా చట్టం ప్రకారం చెట్లు నరికి వేయాలంటే ఫారేస్ట్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి. కానీ ఎలాంటి నిబంధనలు పాటించకుండా భారీ వృక్షాలను నేలమట్టం చేస్తూ ఇటుక బట్టీలకు తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫారేస్టు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఫారేస్ట్ అధికారులు స్పందించి చెట్లను నరికి వేయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్





ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్

పేదలకు సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శనివారం వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామానికి చెందిన పట్నం అనిల్ కు రూ51 వేల చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మండలం జాలిగామ ఎంపీటీసీ రాజిరెడ్డి సహకారంతో చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాలిగామ ఎంపీటీసీ రాజిరెడ్డి, జబ్బాపూర్ యువ నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొండపాక : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు కొండంత అండ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గాండ్ల కనకసేనకు రూ.45 వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సర్పంచ్ రవీందర్‌తో కలిసి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు కొండంత ఆసరాగా నిలుస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, మాజీ సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బుర్గోజు బాలబ్రమ్మం, కొండపాక మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పాతకోటి లింగం,వార్డ్ మెంబర్ సాదుపల్లి కనకసేన గౌడ్, కో ఆర్డినేటర్ పిట్ల దర్గయ్యమాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ గౌడ్, కమిటీ ఛైర్మన్ ఏర్పుల బాలరాజు యాదవ్, నాయకులు పిట్ల రాజు ముదిరాజ్, పరమాండ్ల కనకయ్య బొద్దుల మధు, పాశం నర్సింలు, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోపాటు విద్యా రంగంలో రాణించాలి

మున్సిపల్ చెర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

విద్యార్థులు క్రీడలతో పాటు విద్యారంగంలో రాణించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో క్రీడా దినోత్సవం పురస్కరించుకొని క్రీడలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ ఛైర్పర్సన్ రజిత వెంకన్న మాట్లాడుతూ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం శుభదాయకమన్నారు. నవభారత్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. విద్యార్థులు విద్య రంగంలో రాణించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అనంతరం క్రీడ రంగంలో రాణించిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గంగరవేణి రాజు, వేల్పుల శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ వినీష్ కుమార్ పాల్గొన్నారు.


వాహనాలకు నెంబర్ ప్లేటు కలిగి ఉండాలి



నెంబర్ ప్లేట్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై గంగరాజు

నవతెలంగాణ-మెదక్ డెస్క్ : వాహనదారులు కచ్చితంగా నెంబర్ ప్లేట్లతో పాటు ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లేనిచో తగిన చర్య లు తీసుకుంటామని ఎస్సై గంగరా జు అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి ఎస్సై గంగరాజు తమ సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎస్సై గంగరాజు మాట్లాడుతూ వాహనదారులు నెంబర్ ప్లేటు కచ్చితంగా వాహనాలకు ఉండాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనాల తనిఖీ నిర్వహించామని తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఏఎస్ఐలు బిక్య నాయక్, రవీందర్, సిబ్బంది మధు ,నర్సింలు పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంలోని స్థానిక నూతన పీఏసీఎస్ కార్యాలయ ఆవరణంపై నిర్మిస్తున్న ఏసీ ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనులను పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు శనివారం పరిశీలిచారు. పీఏసీఎస్ కార్యాలయ, ఫంక్షన్ హాల్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని శరత్‌రావు తెలిపారు. పీఏసీఎస్ పాలకవర్గం సభ్యులు, స్థానికులు ఉన్నారు.

ఎర్రవల్లికి జాతీయ పంచాయతీ 2023 అవార్డు



నవతెలంగాణ-మర్కుక్ : జాతీయ పంచాయతీ అవార్డు -2023 సంవత్సరానికిగాను పంచాయితీ పురస్కార్ అవార్డు క్రింద ప్రథమ స్థానంలో మండలంలోని ఎర్రవల్లి గ్రామపంచాయతీ ఎంపికయ్యింది. ఈ గ్రామంలోని ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసి సోలార్ ఎనర్జీని సమర్థవంతంగా ప్రజలు వినియోగించుకుంటున్నారు. ఇది ముఖ్యమంత్రి దత్తత గ్రామం. ముఖ్యమంత్రి సలహాలు, సూచనలు మేరకు గ్రామం అన్నీ రంగాలలో అభివృద్ధి బాటలో మొదటి స్థానంలో ఉంది. గ్రామంలో 519 ఇండ్లకు గాను 414 ఇండ్లకు సౌర పలకల ద్వారా సౌర శక్తితో విద్యుత్ వాడడం జరుగుతుంది. ప్రాజెక్టులో ఒక్కో యూనిట్‌కు 1కెడబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఒక్కో యూనిట్ కిగాను రూ. 1,57,000 ఖర్చయింది. ఇందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.90000 సిఎస్ఆర్ ఫండ్ ద్వారా బీహెచ్ఈఎల్ వారి సహకారం రూ.60000 లు, రూ.7 వేలు ఇంటి యజమాని వాటా ఉంది. ఈ మేరకు సీఎం కేసీఆర్ విజన్‌కు అనుగుణంగా గ్రామ ప్రజల సహకారంతో ప్రజా చైతన్యం, పంచాయతీ పాలక వర్గం సమన్వయం, పంచాయతీ అధికారుల కృషితో సాధ్యమైందని మంత్రి హరీశ్ రావు అభినందించారు.

జాతి చైతన్యం అణగారిన వర్గాల రాజ్యాధికారం



అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
నవతెలంగాణ-మర్కుక్

జాతి చైతన్యం అణగారిన వర్గాల రాజ్యాధికారం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు అంజన్న అన్నారు. శనివారం ఆయన మర్కుక్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ లింగ సత్యనారాయణ ముదిరాజ్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానంగా ఉన్న మూడు ముదిరాజ్ సంఘాలు ఏకమై సంఘటితం పోరాలు చేసినప్పుడే అనుకున్న లక్ష్యం సాధిస్తామన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు సరికాదు

- బీజేపీ బీఆర్ఎస్ దొందు దొందే
- దుబ్బాకలో కాంగ్రెస్ విజయం ఖాయం
- కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తికేయ గౌడ్



నవ తెలంగాణ-దౌల్తాబాద్

వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా దుబ్బాకలో ఎగరడం ఖాయమని కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీనియర్ నాయకుడు పిల్లలమర్రి కరుణాల శ్రీనివాసరావు ఇంట్లో కార్యకర్తల సమక్షంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడంతో రాజకీయంగా అణచివేయాలని ఉద్దేశంతో బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసినంత మాత్రాన ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీకున్న ఆదరణ ఎవరు తొలగించలేరన్నారు. వచ్చే సాధన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే బడుగు బలహీన ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు దొందు దొందే అన్నారు. ప్రజాధనాన్ని వృధా చేయడంలో రెండు పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన పాదయాత్రకు అపూర్వ స్పందన లభించిందన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న తుమ్మల రాజమణి అంత్యక్రియలో పాల్గొనడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త దేవిరెడ్డి, ఉమ్మడి కృష్ణారెడ్డి, సాయి కృష్ణ గౌడ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయం అధ్యక్షులుగా శ్రీనివాస్



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ అయ్యప్ప దేవాలయం కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు ప్రతిష్టాత్మకంగా జరిగిన గజ్వేల్ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్ర ఎన్నికల్లో ఎర్రం శ్రీనివాస్ గుప్త అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా లగిషెట్టి దుర్గం , ప్రధాన కార్యదర్శిగా బచ్చు రవీందర్ , సంయుక్త కార్యదర్శిగా పోడిశెట్టి శ్రీనివాస్ , కోశాధికారిగా నారాయణరెడ్డిలు వారి సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. గతవారం రోజులుగా సాధారణ ఎన్నికలను తలదన్నే రీతిలో అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించగా, శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఓటింగు సాయంత్రం 4 గంటలకు ముగిసింది. శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్ర శాశ్వత సభ్యులుగా ఉన్న 248 మందిలో 231 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఎన్నికల అధికారులుగా గాడిపల్లి భాస్కర్ , లింగోజి , గోవర్ధన్ గుప్త , శ్రీనివాస్ , అమరేందర్ , కళ్యాణ్ లు వ్యవహరించారు . సాయంత్రం జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో విజేతలను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త , మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ , కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్యగుప్త , భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ , ఆయా ఆలయ కమిటీ డైరెక్టర్లు గోలి సంతోష్ గుప్త , నంగునూరి సత్యనారాయణ గుప్త, ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ గుప్త , కొమురవెల్లి ప్రభాకర్ గుప్త , సుధాకర్ గుప్త , లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సంజయ్ గుప్త తదితరులు వారిని ఘనంగా సత్కరించారు .



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ చెందిన గ్రామ పంచాయతీ సేవకురాలు అలువాల రమకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.60 వేల చెక్కును సర్పంచ్ ముత్యంగారి యాదగిరి అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు గొప్ప వరం లాంటిది అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కేవలం అధికారంలో ఉన్న కార్యకర్తలకు మాత్రమే ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వారన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పార్టీలకు అతీతంగా వందలాది మంది నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు అనారోగ్య సమస్యతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుడు కెంసరం నాగరాజు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉమ్మడి నరసింహారెడ్డి, వార్డు సభ్యులు మా శెట్టి నరేష్ గుప్తా, కార్యకర్తలు ఆది బాలకృష్ణ, రెడ్డి శ్రీనివాస్, పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని 5వ వార్డులో ఓషి యు ఎఫ్ ఐ డి సి రూ. 20 లక్షల నిధులతోమురికి కాలువ, సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో సీసీ రోడ్డు మురికి కాలువ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్టర్, అధికారులు పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, బొలిశెట్టి సుధాకర్, వార్డు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ చెరువులో నుంచి అక్రమంగా మట్టి తరలింపు

- మట్టి అక్రమార్కులపై కేసు నమోదు చేయాలి
- మర్కుక్ ఎస్ఐకు పాతూరు గ్రామస్థుల దరఖాస్తు

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాతూరు శివార్లలో ఉన్న బ్రాహ్మణ చెరువు, బొమ్మల కుంటల నుంచి గత వారం రోజులుగా అక్రమంగా మట్టి బకాసురులు రాత్రికి రాత్రి మట్టిని తరలిస్తున్నారని పాతూరు గ్రామస్తులు ఆరోపించారు. శుక్రవారం అర్ధరాత్రి పాతూరు గ్రామస్తులు మట్టికి తరలిస్తున్న టిఎస్ 35టి2108, టిఎస్ 08యుఎఫ్1629, టిఎస్ 36టి3951 నంబర్లు గల డిప్పర్లు, టిఎస్ 35సి3382 నంబర్ గల జెసిబిని గ్రామస్థులు పట్టుకున్నమన్నారు. దీంతో మట్టిని తరలిస్తున్న టిప్పర్ల, జెసిబి యాజమానులు గ్రామస్థులతో వాగ్వివాదానికి దిగి బూతులు తిడుతూ, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో, ఏం చేస్తారో చేసుకోండి అంటూ దబాఇస్తు టిపర్లను, జెసిజిని వేగంతో నడుపుతూ తప్పించుకొని పోయారని గ్రామస్థులు తెలిపారు. గత వారం రోజుల క్రితం రైతులకు మట్టి అవసరముందని చెప్పి, ఈ మట్టిని హైద్రాబాదులోని పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టీలకు అమ్ము కుంటూ లక్షల రూపాయలు దండుకుట్టున్నరని, బడా రాజకీయ నాయకుల అండ దండలతో ఈ వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారిందన్నారు. రాజకీయ నాయకుల అండ దండలు ఉండటంతో ఇంతా జరిగినా అధికారులకు ముడుపులు ముట్టడంతో, చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా పై అధికారులు మేల్కోని ఈ మట్టి అక్రమార్కుపై కేసు నమోదు చేసి, మట్టి దందాను అపాలను ప్రజలు కోరుతున్నారు.



మట్టి బకాసురులపై కేసు నమోదు చేయాలి

మర్కుక్ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు

గత వారం రోజులకు పైగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయం సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని, పాతూరు బ్రాహ్మణ చెరువు, బొమ్మల కుంట నుంచి అక్రమంగా మట్టిని తరలించిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం మర్కుక్ పోలీసు స్టేషన్లలో పాతూరు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ ఏఈఈ, మర్కుక్ తహశీల్దారును వివరణ కోరగా అక్రమంగా మట్టిని తరలించి నవారు ఎవరైనా సరే శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు.



పద్మశాలి సంఘానికి రూ.1.5 లక్షల విరాళం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని పద్మశాలి సంఘాభివృద్ధికి స్థానిక బిల్ల అరుణ దామోదర్ దంపతులు శనివారం రూ.1.5 లక్షల విరాళాలను అందజేశారు. విరాళాన్ని దేవాలయ అవరణంలో భవన నిర్మాణానికి వినియోగించనున్నట్టు అధ్యక్షుడు బూట్ల సూర్య ప్రకాశ్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి మల్లేశం, మచ్చ శేఖర్, నర్మద రవి,కొండ మల్లేశం, దాసరి లక్ష్మయ్య, కొండ ప్రసాద్,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికీ ఆర్థిక సహాయం.

నవతెలంగాణ - దౌల్తాబాద్



మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ఈద న్నగారి రాధమ్మ(38) అనారోగ్యంతో బాధపడతు శుక్రవారం సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసుకొని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ 5000లు ఆర్థిక సహాయం అందజేశారు. రాధమ్మ మరణం చాల భాధకరమన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తానని కుటుంబానికీ బరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సల్ల స్వామి, డాకెలా మల్లేశం, బాలుగారి కృష్ణ , ప్రశాంత్,రాజు, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు

అనారోగ్యంతో యువతి మృతి

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన నీలం సౌమ్య(19) గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. అందరితో కలుపుగోలుగా ఉండే సౌమ్య మృతి చెందటంతో బంధువులు,స్నేహితులు దిగ్భ్రాం తికిలోనయ్యారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డిలు మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేసి , ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో మర్కుక్ ఎంపిటీసీ సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఏగొండ,బీఆర్ఎస్ నాయకులు ర్యాకం స్వామి,సాయిని మహేష్ ,వెంకటేష్, రాములు, కర్ణాకర్, హరి శంకర్, రాజు, తదితరులున్నారు.

శ్రావణ్‌ను సన్మానించిన పొన్నం

నవతెలంగాణ-బెజ్జంకి



జిల్లా కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్‌గా నియామకమైన శానగొండ శ్రావణ్‌ను శనివారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అభినందించి శాలువా కప్పి సన్మానించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు బాధ్యతలు సంక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేయాలని పొన్నం సూచించారు. కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఐక్య ఉద్యమాలతోనే అనుకున్నది సాధించుకుందాం
- రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు



నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం ఐక్య ఉద్యమాలతో ముందుకు సాగాలని రెడ్డి జేఏసీ నాయకులు అన్నారు. శనివారం సిద్దిపేటలోని జరిగిన రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. రెడ్డిలలో వ్యవసాయ కుటుంబం, పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కావాలని ఆ ఉపాధి కోసమే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు కోసం గతంలో అనేక ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు.రెడ్డి కార్పొరేషన్ ఇస్తామని ప్రకటించి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి అమలు కాలేదన్నారు.కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు రాని పిల్లలు సబ్సిడీలు తీసుకుని ఏదైనా పని చేసుకొని బ్రతుకుతారన్నారు. రెడ్డి ఐక్యవేదిక రెడ్డి జేఏసీ రెడ్డి జాగృతి రెడ్డి జేఏసీ రెండు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రెడ్డి అనే ఐదు సంఘాల ఐక్య ఉద్యమాలతో కార్పొరేషన్ సాధించుకునేలా పోరాటం చేద్దామన్నారు.అన్ని జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రెడ్డి కార్పొరేషన్ సాధించుకుందామన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పడితే సంవత్సరానికి సుమారు పదివేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించవచ్చున్నారు. రాజకీయం కంటే కులం ముఖ్యం కాబట్టి ఐక్యంగా ఉండి అనుకున్నది సాధించుకుందాం భవిష్యత్తులో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. రెడ్డి జెఏసి మహిళా నాయకులు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, వసంత రెడ్డి ,పద్మారెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, ఉమాదేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- పంట పొలాలను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-నంగునూరు



అకాల వడగళ్ల వర్షంతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకుంటామని మాజీ ఎంపిపి జప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటి ఉపాధ్యక్షులు ఎడ్ల సోమి రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నంగునూరు, సిద్దన్నపేట, అక్కెనపల్లి గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం అకాల వడగండ్ల వర్షం పడటంతో వరి పంట, మామిడి తోటలు తీవ్ర నష్టం జరిగింది. మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు శనివారం సిద్దన్నపేట గ్రామంలో నష్టపోయిన రైతులను ఓదార్చి పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతకు వచ్చే దశలో వడగండ్ల వర్షం కురువడం బాధకరమన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల పొలాల వద్దకు వచ్చి పంట నష్ట వివరాలను సేకరిస్తారు. పంట నష్ట వివరాలను అంచనా వేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బంతి పడగ కిష్టారెడ్డి, ఏఈఓ ప్రేమ్ సాగర్, ఎంపీటీసీ బెదురు తిరుపతి, నాయకులు సంగు పురేందర్, డాకూరి భాస్కర్ రెడ్డి, బెదురు మల్లేశం, వార్డు సభ్యులు సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లేశం రైతు బంధు సభ్యులు కత్తుల జనార్ధన్ రెడ్డి, డాకూరి శ్రీనివాస్ రెడ్డి, చిలకల తిరుపతిరెడ్డి, కత్తుల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సీపీఐ(ఎం) నిరసన

నవతెలంగాణ-చేర్యాల

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సీపీఐ(ఎం) చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద ప్లే కార్డ్స్ చేబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి వివిధ సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను మోడీ ప్రభుత్వం నిరాకరిస్తుందని వాటిని నిర్లక్ష్యం చేస్తూ వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. సింగరేణి వంటి సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించడానికి పూనుకొంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, నాయకులు పోలోజు శ్రీహరి, రాళ్ల బండి భాస్కర్, ఎస్డి.హజ్గర్, కొంగరి శ్రీధర్,ఎర్రబోసుఅశోక్, మేర్గోజు రామచంద్రం, మంచాల నారాయణ పాల్గొన్నారు.



ప్రశ్నిస్తూ మోడీకి ఉత్తరాలు పంపిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి మోడీ చేసిన వాగ్దానాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తరాలను పంపించారు. ఈ సందర్భంగా నాయకులు దరిపల్లి చంద్రం, మార్క సతీష్ గౌడ్ మాట్లాడుతూ పేదల బ్యాంక్ అకౌంట్ లలో వేస్తానన్న రూ.15 లక్షలు ఏమయ్యాయని, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2014లో ప్రపంచ కుబేరుల జాబితాలో 609 స్థానంలో ఉన్న అదాని సెల్ కంపెనీలు మోడీ ప్రధాని అయినా తర్వాత, ప్రపంచంలో 2వ స్థానంలో 140 బిలియన్ కోట్ల రూపాయల సంపాదనలో ముందున్నాడని అన్నారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ 14 కోట్ల ప్రజల తరుపున మోడీని పార్లమెంట్‌లో నిలదీయడం జరిగిందని, పదే పదే ప్రశ్నిస్తుంటే మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా రాహుల్ గాంధీ మీద పరువు నష్టం దావా కేసు వేశారని, మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా ఎంపీ పదవిపై అనర్హత వేటు వేయడం బిజెపి ప్రభుత్వం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆత్తు ఇమామ్, జిల్లా రైతు సమితి కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దు లక్ష్మి, టీపీసీసీ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు తప్పేట శంకర్, బర్మ రామచంద్రం, మిట్టపల్లి గణేష్, బిక్షపతి, రాములు , గయాజుద్దీన్, ఫయాజుద్దీన్, నరసవ్వ, రజిని , బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటర్నేషనల్, ఈ టెక్నో పేర్లతో ఉన్న హెూల్డింగ్స్‌ను తొలగించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో ఇంటర్నేషనల్, ఈ టెక్నో స్కూల్ పేర్లతో కట్టిన హెూల్డింగ్స్‌ను తొలగించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్, ఈ టెక్నో అని అధిక ఫీజులు తీసుకొని నడుపుతున్న స్కూల్లోనూ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ స్కూల్లలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రచారం చేస్తూన్నారు కానీ ప్రచారం చేస్తున్న సదుపాయాలలో ఏ ఒక్కటి స్కూల్లోలేవన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను వాళ్ళవైపు ఆకర్షించేందుకు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారన్నారు. సౌకర్యాలు లేకున్నా తప్పుడు ప్రచారాలను చేస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవిండ్, ఉపాధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు కర్రోల్ల నవీన్, చెప్యాల సంతోష్, నాయకులు ఆంజనేయులు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ హెల్పర్‌ను ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తొగుట

ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యుత్ హెల్పర్ ను ఉస్మానియా ఆసుపత్రిలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పరామర్శించారు. శనివారం బండారుపల్లి గ్రామానికి చెందిన విలేజ్ హెల్పర్ మహేందర్ వారం రోజుల క్రితం విద్యుత్ షాక్‌కు గురై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే మాధవ నేని రఘునందన్ రావు ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న మహేందర్ పరామర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. అనం తరం ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్ల బృందంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా కోరారు.



వైభవంగా లక్ష్మినరసింహ స్వామి రథోత్సవం

- అత్యధిక సంఖ్యలో రథం వద్ద బారులు తీరిన భక్తులు
- ప్రత్యేక పూజలు చేసిన పలువురు ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మినరసింహ స్వామి రథోత్సవం శనివారం ఉదయం వేకువజామున ప్రారంభమై అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు శేషం మధుసూదన చారి ఆధ్వర్యంలో పండితులు వస్త్రావాచార్యులు మంత్రోచ్చారణల మధ్య వేకువజామున పూర్ణ హుతి లక్ష్మినరసింహ స్వామి ఉత్సవ విగ్రహాలతో సర్వాలంకర రథోత్సవం గుట్టుచుట్టూ ప్రారంభమవగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తులు డివిటీలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ గోపురం ముందు నిలపిన రథం వద్ద దర్శనానికి అత్యధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు. బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలోని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడం విశేషం. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతం చేసిన దేవాలయం చైర్మన్ బండారి రాములు, కమిటి సభ్యులను, పోలీస్ సిబ్బందిని ప్రజాప్రతినిధులు అభినందించారు.

ప్రత్యేకంగా దర్శించుకున్న ప్రముఖులు



లక్ష్మినరసింహ స్వామి రథోత్సవానికి జెడ్పీ చైర్ పర్సన్ వేలేటీ రోజాశర్మ, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు, అడిషనల్ ఏసీపీ మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. వీరికి ప్రధాన ఆలయంలో దేవస్థానం చైర్మన్ బండారి రాములు లక్ష్మినరసింహ స్వామి చిత్రపటాలను జ్ఞాపికగా అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, దేవాదా యశాఖ అధికారులు విశ్వనాథ్ శర్మ, సునీత, ప్రవీణ్, కనకయ్య, పాల్గొన్నారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళన సభకు తరలి వెళ్లిన తిమ్మాయిపల్లిరెడ్డి సంఘ సభ్యులు

నవతెలంగాణ-నంగునూరు



రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని బైరి అంజయ్య గార్డెన్‌లో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని లక్ష్యంతో రెడ్ల ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. శనివారం నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామం నుంచి రెడ్డి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చల్లారం విష్ణువర్ధన్ రెడ్డి, సంఘం సభ్యులు దామోదర్ రెడ్డి ,ఎల్లారెడ్డి, గాల్ రెడ్డి, రాజిరెడ్డి, దశమంతా రెడ్డి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, భీం రెడ్డి,నవీన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రజినీకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హైమత్‌నగర్‌లో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ - దౌల్తాబాద్



మండలపరిధిలోని హైమత్‌నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింలు ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆదేశాల మేరకు రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కరాటే పోటీ విజేతలకు బహుమతి ప్రధానం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్: జపాన్ కరాటే అసోసియేషన్, సిద్దిపేట జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీమ్ సీఐ ఉమెన్స్ దుర్గ, గౌరవ అతిథిగా సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు హాజరై మాట్లాడారు. కరాటే నేర్చుకోవడం వలన ఇమ్యూనిటీ పవర్, బాడీ ఫ్లెక్సిబుల్, వేట్లాస్‌తో పాటు శారీరకంగాను, మానసికగాను ఎంతోగానో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఆడపిల్లలు తప్పనిసరిగా కరాటే విద్యను నేర్చుకోవాలన్నారు. కరాటే నేర్చుకోవడం వలన ఇమ్యూనిటీ పవర్, బాడీ ఫ్లెక్సిబుల్, వేట్లాస్‌తో పాటు శారీరకంగాను, మానసిక గాను ఎంతోగానో దోహదపడుతుందన్నారు. చిన్నారులు చేసిన కరాటే విన్యాసాలు చూపర్లను ఆకట్టుకొని, ఔరా అనిపించి అబ్బురపరిచాయి. అనంతరం అతిథులు సీఐ దుర్గ బహుమతులు అందించారు. భాగ్యరాజ్, సీనియర్ కరాటే జిల్లా చీఫ్ ఆంజనేయులు స్పెషల్ ఆఫీసర్ గౌతమి, టీచర్లు బ్లాక్ బెల్ట్ మాస్టర్ సిద్దార్థ, తేజస్విన్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాల్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-తొగుట





బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామారం గోపాల్ రెడ్డి (44) అకాల మరణం ఎంతో కలిచివేసిం దని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని మండ ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గుడికందులకు చెందిన గోపాల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శనివా రం వేకువ జామున మరణించాడు.సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణా రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య లతో కలిసి స్వగ్రామం లో ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివా లర్పించారు.ఈసందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తుచేశారు.మెదక్ పార్లమెంటు సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పరామర్శించిన వారి లో సర్పంచ్ గంగనిగల్ల మల్లయ్య,మార్కెట్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు బాల్ రెడ్డి,బైరాగౌడ్,సీనియర్ నాయకులు నీలం రెడ్డి,హెచ్.గురువారెడ్డి,రమేష్ గౌడ్,గోరిట గురువారెడ్డి,ఎల్లం,కిష్టాగౌడ్,ఈశ్వర్, పులి యాదయ్య,పాక రాజు,గోపాల్ రెడ్డి,బైరారెడ్డి, కొల్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

లక్ష్మీకిరణ్, పూర్ణబోధలకు సంస్కార భారతి పురస్కారాలు

నవతెలంగాణ-సిద్దిపేట



సంస్కార భారతి జాతీయ సాంస్కృతిక సంస్థ టీ.వీ రంగయ్య సారధ్యంలో షాద్‌నగర్ పట్టణంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై జిల్లాకు చెందిన ప్రముఖ దర్శకుడు, నటుడు, రచయిత, కవి లక్ష్మీకిరణ్ జబర్దస్త్, అలాగే బాలకళాకారుల విభాగంలో సినిమా డబ్బింగ్ కళాకారుడు, బాలనటుడు మాస్టర్ పూర్ణ భోదాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షులు టీ.వీ రంగయ్య, తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మీ శివకుమార్, మునిసిపల్ చైర్మన్ కే నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ,డాక్టర్ వాద్రేవు శివాజీ, ఆకెళ్ళ శివప్రసాద్, సినిమానటుడు డాక్టర్ అల్తాఫ్ హసన్ , పాల్గొన్నారు.

మీ సాయం ...స్ఫూర్తి దాయకం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ప్రార్థించే పెదవుల కన్నా ...సాయం చేసే చేతులు మిన్న అనే నానుడికి నిదర్శనంగా గ్రామానికి చెందిన వారు ఆదర్శంగా నిలుస్తున్నారు. మిరుదొడ్డి మండలం కేంద్రానికి చెందిన కొండ వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులను పద్మశాలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ జనార్ధన్, జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం ఆంజనేయులు రూ. 6వేలు, ఇత్తడి వ్యాపార స్నేహితులు గడ్డం ఆంజనేయులు, సిద్దాల సత్తయ్య, ఎలుముల స్వామి, ఎలుముల మారుతిలు కలిసి రూ. 5వేలు, గ్రామానికి చెందిన కానుగంటి కోటేశ్వర్ 25 కిలో బియ్యం అందజేశారు. అనంతరం మిరు దొడ్డి టిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరమర్శోపాటు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తులో సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

నేడు(ఆదివారం) జరిగే ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు న్యాల్‌కల్ మండల జెడ్పీటీసీ బి. స్వప్న భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు.



మెదక్‌డెస్క్ : మనూర్ మండలంలోని బోరంచ గ్రామానికి చెందిన స్వీట్ చిల్డ్రన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్ ఖేడ్ ప్రజలకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవధుల్లోని త్యాగధనుడు ఏసుక్రీస్తు అని అన్నారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమా, దయ, కరుణ కలిగి ఉండాలన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్



నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సత్యం ల్యాండ్రీ షాప్ వద్ద ల్యాండ్రీ ఓనర్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఏడో వార్డు కౌన్సిలర్ జుబేదా ఖాతూన్-ఎక్బాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జుబేదా ఖాతూన్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ల్యాండ్రీ ఓనర్ రాచకొండ శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిరుకూరి శ్రీనివాస్, గుడాల ప్రభాకర్, పోలోజు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బోదకాలు వ్యాధిని నిర్మూలిద్దాం



నవతెలంగాణ-నంగునూరు

బోదకాలు వ్యాధి నిర్మూలన కోసం అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని ఎంపీటీసీ బెదురు తిరుపతి సూచించారు. శనివారం నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో 18 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా కిట్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి సోకినవారికి ప్రభుత్వం మందులతో పాటు కిట్లు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంగు పురేందర్, హెల్త్ అస్టెంట్ బాస్కర్ బాట్ల,నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి,మల్లారెడ్డి,తిరుపతి రెడ్డి, మల్లేశం,కోటి రెడ్డి, శంకర్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి,ఆశా వర్కర్లు మమత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ముస్లీం ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-తొగుట

మండలంలోని చందాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి సర్పంచ్ బొడ్డు నర్సింలు ఆధ్వర్యంలో ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లీంలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్ర మంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడి పల్లి రాంరెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ నర్సెట్టి మల్లేశం, ఉప సర్పంచ్ చంద్రం, నాయకులు సుభాష్, అనిల్ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి అండాదండ

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

'కార్యకర్తలే పార్టీకి అండాదండ' అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ అందోల్ నియోజ కవర్గం పరిశీలకుల సన్నాహక ఆత్మీయ సమ్మేళనం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ విజన్‌ని తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తున్నదన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాదులు అని.. వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. విపక్షాలు చేసే కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్ని కలకు సమయాత్తం చేయాలని సీఎం కేసీఆర్ సూచిం చారన్నారు. పార్టీ బలోపేతం పై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యక్తలు గ్రామాల్లో వివరించాలన్నారు. బీఆర్‌ఎస్‌ను చూసి బీజేపీకి భయం పట్టుకున్నదన్నారు. తెలంగాణ ప్రజలుమళ్లీ బీఆర్ ఎస్‌కే అధికారం కట్టబెట్టనున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, జిల్లా బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, బిక్షపతి, నారాయణ, సాయికుమార్, జగన్మోహన్ రెడ్డి, జగదీశ్వర్, విజయ్, మల్లయ్య, కాశీనాథ్, లక్ష్మీకాంత రెడ్డి, నాగభూషణం, వీరారెడ్డి, నరసింహారెడ్డి, విటల్, సంజీవయ్య, వీరప్ప, నరేందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు



నవతెలంగాణ-కల్హేర్ :

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఖేడ్ పట్టణంతో పాటు అన్ని మండలాల ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయించి.. పట్టాలను సైతం శనివారం తన క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డికి రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షడు, గౌడ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, బాచేపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మెన్ డి.సాయిబాబా గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు జర్నలిస్టులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాలను సమానంగా అభివృద్ధి చేస్తూ అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవతో జర్నలిస్టులందరికీ నివాస గృహాలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఆయన వెంట కల్హేర్ మండల రిపోర్టర్లు ప్రవీణ్, శంకర్ తదితరులున్నారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక కృషి



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ గ్రామ పంచా యతీని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నా మని సర్పంచ్ శివశంకరయ్య స్వామి అన్నారు. గ్రామంలోని బుడగ జంగం, బురుజు నుంచి ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.15 లక్షలతో వేయనున్న సీసీ రోడ్డు పనులను టెంకాయ కొట్టి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామస్తులు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ నాయకుడు మఠం శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలతో తస్మాత్ జాగ్రత్త..

- ముగ్గురు వ్యక్తుల నుంచి మొత్తంగా రూ.2,51,207 అపహరణ



నవతెలంగాణ-గుమ్మడిదల

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వేలల్లో డబ్బులు పోగొట్టుకున్నారని.. ఈ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయ్ కృష్ణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అన్నారం ప్రకృతి నివాస్‌కు చెందిన అవిరాల్ సింగ్ తోమార్‌కు ఇటీవలే వాట్సప్లో ఓ లింక్ వచ్చింది. లింక్ ఓపెన్ చేయగా.. వీడియో లైక్ చేస్తే రూ.1000కి రూ.1600 బోనస్ ఇస్తామని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. దీంతో అవిరాల్ సింగ్ తోమార్ విడతల వారీగా రూ.1,26,000 వేలు పంపించగా.. వారు వాపస్ ఇవ్వలేదు. అలాగే గుమ్మడిదలకు చెందిన చింత వెంకట రామయ్య జియో రీచార్జి చేయగా.. రీచార్జి కాలేదు. దీంతో కస్టమర్ కేర్ కోసమని ఓ నెంబర్‌కు ఫోన్ చేయగా వారు పంపించిన లింక్‌ను ఓపెన్ చేశాడు. దీంతో తన అకౌంట్ నుంచి రూ.28,122 విత్-డ్రా అయ్యాయి. అదేవిధంగా దోమడుగుకు చెందిన పన్నీర్ సెల్వం తన కూతురి పాస్ పోర్ట్‌ను చెన్నైకి కొరియర్ ద్వారా పోస్ట్ చేశాడు. అది వెళ్లకపోవడంతో గూగుల్ ట్రాకింగ్ చేయగా.. ట్రాకింగ్ ఫీజు రూ.2 పంపమని సూచించింది. తాను రూ.2 పంపగానే అకౌంట్ నుండి రూ.97,085 విత్-డ్రా అయ్యాయి. దీంతో బాధితులు ముగ్గురు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.